keratam.in

# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

గురువారం, 17 ఆగష్టు 2023



## డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం ఇవ్వాలి

- మూడు సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



3

# ఇదెక్కడి చోద్యం..!

## ఆశ్రమ పాఠశాల పిల్లల ఉసురు పోసుకుంటున్నారు..!?

- ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినీలతో వెట్టిచాకిరి
- హెచ్ఎం, వార్డెన్, సిబ్బంది ఇంట్లో రోజూ పనికి..
- వంట, ఊడ్చడం, బట్టలు ఉతకడం,వంట పాత్రలు కడగడం వంటి పనులు చేయాల్సిందే....?
- రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, వార్డెన్ నిర్వాకం
- ఉన్నతాధికారుకుల ఫిర్యాదు చేసేందుకు విద్యార్థి సంఘాలు



అంట్లు కడుగుతున్న విద్యార్థి..



ఇంట్లో ఊడుస్తున్న విద్యార్థులు..

శామ్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)

తమ పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలనుకున్న తల్లిదండ్రుల గంపెడాశలతో ఆశ్రమ పాఠశాలల్లో చేర్పిస్తే... ఇలా ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఇండ్లల్లో పనిమనుషులుగా మారుతున్నారు. స్థానిక భద్రాచలం ఏటిడీఓ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలతో హెచ్ఎం, వార్డెన్ వెట్టిచాకిరి చేయిస్తున్న ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలలోకి వెళ్తే...

రామచంద్రుని పేట ఆశ్రమ పాఠశాలలో



పాఠశాలలో పడకేసిన పారిశుధ్యం..

విద్యార్థినీలతో హెచ్ఎం, వార్డెన్, ఇతర సిబ్బంది పనులు చేయిస్తున్నట్లు గత ఆదివారం ఓ విలేకరుల బృందం సందర్శించిన సమయంలో వెలుగులోకి వచ్చింది. వెంటనే ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, వార్డెన్, సిబ్బంది నిర్వాకంపై విద్యార్థినీలతో వెట్టి చేయిస్తున్నందుకు గాను సదరు విలేకరుల బృందం చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్లకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలతో పనులు చేయిస్తున్నట్లు విద్యార్థినీలు వరదల సమయంలో ఇంటికి వెళ్ళినవారు ఏడుస్తూ విలేకరులకు, విద్యార్థి సంఘాల నాయకులకు ఫోన్లు చేసిన ఆడియో నెట్టింట ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినీలను వేధిస్తున్నట్లు, రావే, పోవే అంటూ పసిపిల్లలను సంబోధిస్తూ, చదువుకోవడానికి వచ్చిన విద్యార్థినీలతో వ్యవహరిస్తున్న తీరు ఆడియో వింటే ఎవరినైనా కోపోద్రిక్తులను చేయకమానదు. పలు ఆధారాలతో పిఓకు ఫిర్యాదు చేయాలని విద్యార్థి సంఘాలు, పలు కుల సంఘాలు భావించినా గత కొద్ది రోజులుగా సదరు ఐటిడిఏ పిఓ అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ఏదేమైనా విద్యార్థినీలతో తరగతులు హాజరుకాకుండా తమ సొంత



పనులు చేయిస్తున్న వారిపై బాలకార్మిక చట్టం క్రింద కేసు నమోదు చేయవలసిన అవసరం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. విధుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెచ్ఎం, వార్డెన్, సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలు ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులతో పనులు చేయించడం ఓ అలవాటుగా మారింది. సదరు హెచ్ఎం తప్పును కప్పిపుచ్చుకునేందుకు ముందస్తుగా విద్యార్థులను పిలిచి మీటింగ్ పెట్టడం, సిబ్బందితో మీటింగ్ పెట్టి తన తప్పేమీ లేదన్నట్లుగా వ్యవహరించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కాగా ఇదే విషయమై సదరు హెచ్ఎంను వివరణ కోరగా.. మీటింగ్ పెట్టి చర్చిస్తామని తెలిపారు. కాగా మీటింగ్ పెట్టి సమాచారం ఎవరు చేరవేశారు..? ఫోటోలు ఎలా బయటకు వెళ్లాయి..? అన్న అంశాలపై ఆరా తీసినట్టు తెలిసింది. ఉన్నతాధికారులు దృష్టి సారించి సదరు హెచ్ఎం, వార్డెన్, సిబ్బంది చిన్నారులతో వెట్టిచారికి చేయిస్తున్న విషయంపై తగు చర్యలు తీసుకోవాలని, బాల కార్మిక చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పలువురి విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## మీ పిల్లలను.. ఇంటిని అపరిశుభ్రంగా ఉంచుతారా..?

- అపరిశుభ్రంగా ఉన్న హాస్టల్‌లో పిల్లలు ఏ విధంగా చదువుకుంటారు..
- విద్యార్థులకు ఏం సామాన్లు ఇస్తున్నారో నివేదిక అందచేయాలి
- ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్..
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక
- అంబేద్కర్ సెంటర్లోని బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ
- ఎస్సి అభివృద్ధి శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

2

## జర్నలిస్టుల పిల్లల స్కూల్ ఫీజుల్లో 50 శాతం రాయితీ..

### ఫలించిన టియూడబ్ల్యూజె (టిజెఎఫ్) నాయకుల కృషి

- సర్క్యులర్ జారీ చేసిన భద్రాద్రి కొత్తగూడెం? డీఈఓ..
- హర్షం వ్యక్తం చేసిన యూనియన్ నేతలు
- ధన్యవాదాలు తెలిపిన జిల్లా జర్నలిస్ట్‌లు

2

# మీ పిల్లలను.. ఇంటిని అపరిశుభ్రంగా ఉంచుతారా..?

- అపరిశుభ్రంగా ఉన్న హాస్టల్‌లో పిల్లలు ఏ విధంగా చదువుకుంటారు..
- విద్యార్థులకు ఏం సామాన్లు ఇస్తున్నారో నివేదిక అందచేయాలి
- ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్..
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక
- అంబేద్కర్ సెంటర్లోని బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ
- ఎస్సి అభివృద్ధి శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం



**శామ్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)**

మీ పిల్లలను, మీ ఇంటిని ఇలాగే అపరిశుభ్రంగా ఉంచుతారా... అపరిశుభ్రంగా ఉన్న హాస్టల్‌లో పిల్లలు ఏ విధంగా చదువుకుంటారు..!?.. విద్యార్థులకు ఏం సామాన్లు ఇస్తున్నారో నివేదిక అందచేయాలి... ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్.. మళ్లీ తనిఖీ చేయడానిక వస్తా.. అప్పుడు కూడా ఇలానే ఉంటే చర్యలు తీసుకుంటానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక హెచ్చరించారు. పిల్లలకు ట్రంక్ పెట్టెలు ఇవ్వలేదు, బెడ్స్ ఇవ్వలేదు .. హాస్టల్ అపరిశుభ్రంగా ఉంది .. ఇలా ఉంటే పిల్లలు ఏ విధంగా చదువుకుంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఎస్సి అభివృద్ధి శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పాల్వంచ మండలం, అంబేద్కర్ సెంటర్లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదిని, విద్యార్థుల రూములను పరిశీలించారు. విద్యార్థులతో ఎలాంటి ఆహారం పెడుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని వంటగదిని పరిశీలించారు. రూములకు వైట్వాష్ లేదు, ఎక్కడి బూజులు అక్కడే ఉన్నాయి, వంటగదిలో అపరిశుభ్రత ఉంది, అక్కడే వంట సామాగ్రి ప్రక్కనే చెత్త ఉంది. ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పాచ్ వర్కులున్నాయి ఏంటి ఈ దుస్థితి అని ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారికి తక్షణమే ఫోన్ చేసి విద్యార్థులకు ఏం సామాన్లు ఇస్తున్నారు తనకు నివేదిక అందచేయాలని ఆదేశించారు. రిజిష్టర్లో నమోదులు ప్రకారం విద్యార్థులు ఇక్కడ లేరని, ఎందుకు వ్యత్యాసం వస్తున్నదని వార్డెన్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషోర్ అనే 8వ తరగతి విద్యార్థిని ఎందుకు బడికి వెళ్లలేదని అడిగి తెలుసుకున్నారు. జ్వరం వస్తున్న కారణంగా వెళ్లలేకపోయానని విద్యార్థి తెలుపగా ఎన్ని రోజుల నుండి జ్వరం వస్తున్నదని, ఆసుపత్రిలో చూపించారా లేదా మందులు వేసుకున్నావా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇవ్వకపోతే తనకు చెప్పాలని, పరీక్షలు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటానని విద్యార్థికి సూచించారు. వ్యాధులు ప్రబలే కాలమని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. హాస్టల్ నిర్వహణ తీరు అస్సలు బాలేదని, ఇదే లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్ అని మళ్లీ తాను పరిశీలనకు వస్తానని మార్పు కనబడకుంటే చర్యలు తీసుకుంటానని వార్డెన్ను హెచ్చరించారు. ఎక్కడి నుండి వస్తారు, ఎందుకు స్థానికంగా ఉండటం లేదని, ఎవరొచ్చినా వార్డెన్ అందుబాటులో ఉండరట అంటూ వార్డెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైట్వాష్ వేయించినట్లు చెప్తున్నారు కానీ ఎక్కడా వేసిన దాఖలాలు లేవని వార్డెన్ను ప్రశ్నించగా బయట వేయించామని చెప్పగా బయట వేస్తే ఏం లాభం విద్యార్థులుండే గదులకు వేయించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో నాయబ్ తహసిల్దార్ వినయశీల తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల పిల్లల స్కూల్ ఫీజుల్లో 50 శాతం రాయితీ..

**ఫలించిన టియూడబ్ల్యూజె (టిజెఎఫ్) కృషి**

- సర్క్యులర్ జారీ చేసిన భద్రాద్రి కొత్తగూడెం? డీఈఓ..
- హర్షం వ్యక్తం చేసిన యూనియన్ నేతలు
- ధన్యవాదాలు తెలిపిన జిల్లా జర్నలిస్ట్‌లు

**శామ్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లల ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ.. జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సోమశేఖర శర్మ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారులకు, ప్రైవేట్? స్కూళ్లకు సర్క్యులర్? జారీ చేశారు. 2023-24 అకడమిక్ ఇయర్‌కు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం స్కూళ్లలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని స్పష్టం చేశారు. జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్ల ఫీజులో రాయితీ కోరుతూ గత నెలలో 6వ తేదీన భద్రాద్రి ?జిల్లా విద్యాశాఖ అధికారులను కలిసిన టియూడబ్ల్యూజె (టిజెఎఫ్)-143 ప్రతినిధి బృందం డీఈఓకు వినతి పత్రం అందించింది. దీనికి డీఈఓ సానుకూలంగా స్పందిస్తూ.. సర్క్యూలర్ జారీ చేశారు. ఫీజు రాయితీపై డీఈఓ ఆదేశాలు జారీ చేయడం పట్ల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కల్లోజీ శ్రీనివాస్, మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్ష, కార్యదర్శులు వట్టికొం డ రవి, సిహెచ్ నరసింహరావు, యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేయగా జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లు యూనియన్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## త్వరలోనే గడపగడపకు గడల

- విజయవంతం చేయాలని పిలుపు..
- ప్రజలకు అవగాహన కలిపిస్తున్న డా.జి.యస్.ఆర్. ట్రస్ట్ సభ్యులు

**శామ్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని చుంచుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన డా.జి.యస్.ఆర్.ట్రస్ట్ సభ్యులు మలోత్.శివనాయక్ ఆధ్వర్యంలో "గడప గడపకు - గడల" మీ కొడుకుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అవగా హన కలిపించినారు. విద్యా, వైద్యం, ఉపాధి వంటి అవసరాలను ప్రతి ఒక్కరూ డా.జి.యస్.ఆర్. ట్రస్ట్ సేవా కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు, మేనేజర్ చంద్రగిరి.అంజి, ఆరెల్లి.శ్రీనివాస్, చుంచుపల్లి గ్రామస్తులు వాలి, రుక్మిణి, వెంకన్న, సునీత, రాంబాయి, రమేష్, మంజుల, విజయ, శ్రీను, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగంపై ఇక సమరం..

**హైదరాబాద్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)**

మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఎగైనిస్ట్ డ్రగ్ అబ్యూజ్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్) సందర్భాన్ని పురస్కరించుకుని మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలలో స్ఫూర్తివంతమైన అవగాహనను వ్యాప్తి చేసేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్‌తో కలిసి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా చేతులు కలిపింది. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సృష్టించడంలో నార్కోటిక్స్ బ్యూరో దార్శనీకతకు తోడ్పాటును అందిస్తూ అక్రమ మాదక ద్రవ్యాల వలన కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు ప్రభావవంతమైన అవగాహన కల్పించే లక్ష్యంతో గ్రాన్యూల్స్ పలు ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించింది. గ్రాన్యూల్స్ ఇండియా, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్ చట్టవిరుద్ధమైన మాదకద్రవ్యాల దుర్వినియోగం గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి కట్టుబడి ఉన్నాయి, వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలు మరియు మొత్తం దేశాలపై మాదక ద్రవ్యాలు చూపే ప్రతికూల ప్రభావాన్ని ఇవి హైలైట్ చేస్తాయి. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలను చురుగ్గా నిమగ్నం చేసేందుకు, చేపట్టిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ చొరవలో భాగంగా, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్ సహకారంతో గ్రాన్యూల్స్ ఇండియా 2023 జూన్ 28, బుధవారం హైదరాబాద్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో పలు ఆసక్తికరమైన కార్యక్రమాలను నిర్వహించింది:

**మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు వీధి నాటకం :** ఈ శిబిరంలో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క తీవ్ర సమస్యపై అవగాహన కలిగించే ఒక వీధి నాటకం ప్రదర్శించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో అవగాహన మరియు సామూహిక బాధ్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ బలమైన సందేశాన్ని ఈ నాటకం రూపంలో అందించింది. ప్రేక్షకుల పరిజ్ఞానాన్ని పరీక్షించేందుకు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై క్విజ్ : కార్యక్రమంలో పాల్గొన్న వారి పరిజ్ఞానాన్ని పరీక్షించడానికి మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు దాని సంబంధిత ప్రమాదాలపై క్విజ్ పోటీని నిర్వహించింది. క్విజ్ ఆసక్తికరమైన కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఈ అంశంపై ప్రేక్షకులకు విలువైన సమాచారాన్ని అందించింది, సమాచారానికి అవసరమైన సాధనాలతో వ్యక్తులను శక్తివంతం చేసింది.

**మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని చర్చించడానికి, గుర్తించడానికి మరియు నిరోధించడానికి ఆరోగ్య నిపుణుడిచే ప్రసంగం :** మాదకద్రవ్యాల దుర్వినియోగంకు సంబంధించిన రంగంలో ప్రఖ్యాతి చెందిన నిపుణుడు ఆసక్తికరమైన ప్రసంగం చేశారు. మానవ శరీరంపై మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన ఏర్పడే శారీరక మరియు మానసిక ప్రభావాలను తెలియజేశారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడంలో మరియు మాదకద్రవ్య వ్యసనం యొక్క ప్రమాదాల పట్ల సమాజంలో అవగాహన పెంపొందించడంలో సమిష్టి కృషి యొక్క తక్షణ అవసరాన్ని ఈ సందర్భంగా ఆరోగ్య నిపుణుడు నొక్కిచెప్పారు.

ఈ కార్యక్రమాల ద్వారా మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే ప్రమాదాల గురించి వ్యక్తులు, కుటుంబాలు, సమాజంలో బాధ్యతాయుతమైన భావాన్ని పెంపొందించడాన్ని, అవగాహన కల్పించడాన్ని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో సహకారంతో గ్రాన్యూల్స్ ఇండియా స్థానిక ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం ద్వారా ఆసక్తికరమైన చర్చను రేకెత్తించాలని, సమాజంలో సానుకూల మార్పును తీసుకురావాలని ఆశిస్తున్నాయి.

గ్రాన్యూల్స్ ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ చిగురుపాటి, ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ నార్కోటిక్స్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆసక్తిగా ఉన్నదని అన్నారు. "బాధ్యతాయుతమైన ఒక ఫార్మాస్యూటికల్ కంపెనీగా, గ్రాన్యూల్స్ ఇండియా మన సమాజాన్ని పట్టి పీడిస్తున్నటు వంటి మాదకద్రవ్యాల దుర్వినియోగం సమస్యను ఎదుర్కోవాల్సిన ఆవశ్యకతను గుర్తించింది.

# డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం ఇవ్వాలి

- మూడు సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**శామ్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)**
సింగరేణి సంస్థలో మూడు సంవత్సరాల నుంచి నాలుగు సంవత్సరాల వరకు సర్వీస్ లో ఉండి ఒక సంవత్సరం మస్టర్ ను ప్రాతిపదికన తీసుకొని డిస్మిస్ అయిన కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.బుధవారం పార్టీ కార్యాలయంలో సింగరేణి డిస్మిస్ అయిన కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించక ముందు ఉద్యమ నేతగా కెసిఆర్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో ఆంధ్రా పాలకులు నిర్దాక్షిణ్యంగా తొలగించిన ప్రతి సింగరేణి కార్మికుని గుండెలో పెట్టుకొని చూసుకుంటామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.వన్ టైం సెటిల్మెంట్ కింద ప్రతి ఒక్కరికి అవకాశం ఇచ్చి మరోమారు సింగరేణి కార్మికులుగా ఉద్యోగ భృతిని కల్పిస్తానని చేసిన వాగ్దానాన్ని ఇకనైనా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.2000 సంవత్సరం నుంచి డిస్మిస్ కార్మికులు ఇప్పటివరకు వివిధ రూపాలలో తమ బాధను,ఆవేదనను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కంటితుడుపు చర్యగా వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప డిస్మిస్ కార్మికులకు భరోసా కల్పించలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణి వ్యాప్తంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొలగించిన కార్మికులు 100 లోపు ఉన్నారని,వారికి కూడా ఒక అవకాశం కల్పిస్తే ఆ కుటుంబాలకు భరోసా ఇచ్చినట్లు అవుతుందని తెలిపారు.మూడు,నాలుగు సంవత్సరాల సర్వీసు తోపాటు ఒక సంవత్సరంలో 100 మస్టర్లను ప్రాతిపదికన తీసుకొని వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలన్నారు.ఈవిషయంలో సింగరేణి యాజమాన్యం,గుర్తింపు సంఘం,ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్మిస్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెనిగారపు నిరంజన్ కుమార్,డిస్మిస్ సంఘం నాయకులు గంధం మల్లికార్జున్ రావు,కన్నబోయినా మురళి,బీఎస్పీ పట్టణ అధ్యక్షుడువంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.








## మొక్కల రాజశేఖర్ ను సన్మానించిన మంత్రి

**శామ్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ భద్రాద్రి వనజీవిగా పిలువబడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా సుమారుగా 2 లక్షల మొక్కలు నాటుతూనే సింగరేణి సంస్థ సెంట్రల్ వర్క్ షాప్ కొత్తగూడెం నందు అంకితభావంతో విధులు నిర్వహిస్తు, డ్యూటీ తర్వాత సమాజ, ప్రకృతి శ్రేయస్సు కోసం మొక్కలు, పండ్లగింజలు నాటుతున్న ప్రకృతి హరిత దీక్ష అండ్ గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు, క్రితంలో ప్రముఖులకు ప్లాస్టిక్ పూల బొకేల బదులు పచ్చని మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలపాలనే వినూత్న సాంప్రదాయానికి శ్రీకారం చుట్టిన మొక్కల నుర్వి రాజశేఖర్ గురించి బిఆర్ఎస్ నేత మూడ్.జయరామ్ నాయక్ ద్వారా తెలుసుకొని తన ఇంటివద్ద ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిరోజు క్రమం తప్పకుండా దీక్షతో 1141 రోజులుగా మొక్కలు నాటుతున్న మొక్కల నుర్వి రాజశేఖర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యువ నేత మూడ్ జయరామ్ నాయక్, సేవా లాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ సురేష్ నాయక్, జరుపుల భద్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ చేయూత

### గిరిజన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**శామ్, ఆగష్టు16(కెరటం ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం తోకబంధాల గ్రామ పంచాయతీలోని గంద్రబంధ అనే గిరిజన గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు హ్యాపీ టూ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. మొన్న రెండు వారల క్రితం వారం రోజుల పాటు కురిసిన వర్షాలకు ఆ గ్రామంలో రాకపోకలు ఆగిపోవడంతో ఇపుడే ఇపుడే తేరుకొని సహాయం కోసం ఎదురుచూస్తానరని తెలుసుకొని.ఆ కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. కేతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి గారి జ్ఞాపకార్ధంగా వారి కూతురు అల్లుడు రాంగోపాల్ రెడ్డి జమున గార్ల సహకారంతో ఆ గ్రామానికి నిత్యవసర వస్తువులు అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి కుటుంబాలకు అండగా ఉండీ వారికి సహకరిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సంజయ్, చందు, వినయ్, లేంటిల్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

